**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.13-03-2017.**

# పోలీసు వారికి సంవత్సరాంతపు మెడికల్ చెకప్.

రాష్ట్రంలోని ప్రతి పోలీసు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి.గారు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు నగర పోలీస్ కమీషనర్ గారు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు పనిచేస్తున్న పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరికి అన్నిరకములైన వైద్యపరీక్షలు (షుగర్ టెస్ట్, బి.పి., గుండె, ఉపిరితిత్తులు, లివర్, కిడ్నీ వంటి వాటికి సంబందించి) పూర్తి బాడీ చెకప్ చేయుటకు గాను డీప్ ట్రస్ట్ వారి సహకారంతో సంవత్సరాంతపు మెడికల్ క్యాంప్‌ను ఈ రోజు అనగా ది.13.03.2017న నగర ఇన్ చార్జ్ సి.పి.శ్రీ ద్వారాకా తిరుమలరావు ఐ.పి.యస్. అడిషనల్ డి.జి., సి.ఐ.డి. గారు ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండు నందు ప్రారంభించడం జరిగింది.

ఈ రోజు నుండి సుమారు 40 రోజుల పాటు ప్రతిరోజు సుమారు 120 మంది పోలీసు సిబ్బందికి వైద్యపరిక్షలు నిర్వహించి వారికి తగిన సలహాలను ఇవ్వడం జరుగుతుంది. అంతేకాకుండా విజయవాడ నగరంలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది ఈ సంవత్సరాంతపు వైద్యపరీక్షలకు వచ్చి అన్ని పరీక్షలను చేయుంచుకోవల్సిందిగా తెలిపారు.

ఈ కార్యక్రమానికి నగర ఇన్ చార్జ్ సి.పి.శ్రీ ద్వారాకా తిరుమలరావు ఐ.పి.యస్. అడిషనల్ డి.జి., సి.ఐ.డి. గారితో పాటు, జాయింట్ సి.పి. శ్రీ హరికుమార్ ఐ.పి.యస్. గారు, డిప్యూటీ పోలీస్ కమీషనర్లు, శ్రీ జి.వి.జి.అశోక్ కుమార్ ఐ.పి.యస్. గారు, శ్రీ పాలరాజు ఐ.పి.యస్. గారు, మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

---xx---